ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -245 | పేజీలు - 8 | వెల - 03/- | సోమవారం15 డిసెంబర్ 2025

## ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్‌లో
# ఘోర ఉగ్రదాడి

ఒక ఉగ్రవాదితో సహా

**12 మంది మృతి**

**29 మందికి గాయాలు**

కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని మోదీ





2లో.




## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా
# నితిన్ నబీన్

- నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు
- కష్టపడి పనిచేసే కార్యకర్త అని ప్రధాని ప్రశంస
- ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్
- వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ



**ఢిల్లీ డిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్.**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్‌ను నియమిస్తూ బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. మిగతా 2లో...

## అనకాపల్లిలో బార్క్
# భారీ క్యాంపస్

భారత అణుశక్తి రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశంలో అణు శాస్త్ర పరిశోధనలు, ఆధునిక రియాక్టర్ టెక్నాలజీలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) ఆంధ్రప్రదేశ్‌లో భారీ పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. అనకాపల్లి జిల్లాలో సుమారు 3,000 ఎకరాల విస్తీర్ణంలో ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మించనున్నారు.

### అణు పరిశోధనలకు కీలక కేంద్రంగా ఏపీ

- అనకాపల్లి జిల్లాలో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ భారీ క్యాంపస్
- దాదాపు 3,000 ఎకరాల్లో పరిశోధన-అభివృద్ధి కేంద్రం
- ప్రాజెక్టు కోసం అటవీ భూముల బదలాయింపునకు సూత్రప్రాయ ఆమోదం
- అధునాతన రియాక్టర్ టెక్నాలజీలను బలోపేతం చేయడమే లక్ష్యం

2లో.



## స్మార్ట్ రేషన్ కార్డుల ఉచిత పంపిణీకి
# నేడే ఆఖరి గడువు..

- తర్వాత డబ్బులు చెల్లించాల్సిందే!
- గడువు దాటితే కార్డుకు రూ.200 చెల్లించాల్సిందేనన్న అధికారులు
- గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా కార్డుల జారీ




2లో.



2లో.

## హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం
# చూపితే కఠిన చర్యలు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి ఆరా
- గాయపడిన ఇద్దరు విద్యార్థులకు మెరుగైన వైద్యమందించండి
- జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫోన్ లో మంత్రి ఆదేశం
- బాధ్యులపై చర్యలు తీసుకోండి : మంత్రి సవిత

# మళ్ళీ హస్తానికే..!

**రెండోవిడత పంచాయతీ పోరులో 2,241 మంది కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపు**

- బీఆర్ఎస్ 1,186, బీజేపీ 268, ఇతరులు 624
- పోటెత్తిన ఓటు..85.86 పోలింగ్
- అత్యధికంగా భువనగిరిలో 91.72 శాతం
- అత్యల్పంగా నిజామాబాద్‌లో 71.79

**హైదరాబాద్డిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్.**
రెండోవిడత పంచాయతీ ఎన్నికల్లోనూ అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మొదటి విడతలో అత్యధిక స్థానాలు గెలుచుకుని జోష్ మీదున్న ఆపార్టీ.. రెండో విడతలోనూ మెజారిటీ సర్పంచ్ స్థానాలను దక్కించుకుంది. మిగతా 2లో...



# ఓట్ల దొంగ.. గద్దె దిగు

**ఢిల్లీలో భారీ ఎత్తున కాంగ్రెస్ 'ఓట్ చోరీ' నిరసన కార్యక్రమం**



- ఎన్నికల సంఘం బీజేపీతో కుమ్మక్కైందని రాహుల్ ఆరోపణ
- "ఓట్ల దొంగ.. గద్దె దిగు" నినాదంతో దద్దరిల్లిన సభా ప్రాంగణం
- సత్యంతోనే మోదీ ప్రభుత్వాన్ని తొలగిస్తామన్న రాహుల్ గాంధీ
- రాబోయే రాష్ట్రాల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

**ఢిల్లీడిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్.**
ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో 'ఓట్ల దొంగ.. గద్దె దిగు' పేరిట భారీ నిరసన సభ నిర్వహించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సోనియా గాంధీ సహా పలువురు సీనియర్ నేతలు, వేలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ... కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) బీజేపీ ప్రభుత్వంతో కుమ్మక్కైందని తీవ్ర ఆరోపణలు చేశారు.
మిగతా 2లో...

## సీనియర్ అధికారుల
# ఆదేశాల మేరకే ట్యాపింగ్

### మూడోరోజు సిట్ ముందు ప్రభాకర్‌రావు వాంగ్మూలం

**హైదరాబాద్డిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్.**
తన సీనియర్ల ఆదేశం మేరకే ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం నడిచిందని ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు సిట్ అధికారుల ముందు వాంగ్మూలం ఇచ్చినట్టు తెలిసింది. ఆదివారం మూడోరోజు సిట్ అధికారులు ప్రభాకర్‌రావును జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్‌రావును తమ కస్టడీలోనే ఉంచుకొని సిట్ అధికారులుమిగతా 2లో...



# ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం



- ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నారని కవిత ఆరోపణ
- హైదరాబాద్‌లో 7500 బస్సులను 3500కు తగ్గించారని విమర్శ
- జనంబాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సమస్యల గుర్తింపు
- అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్

**హైదరాబాద్డిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్.**
తెలంగాణలో ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. మిగతా 2లో...

# ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్‌లో ఘోర ఉగ్రదాడి

## యూదుల హనుక్కా పండుగ వేడుకలే లక్ష్యంగా కాల్పులు

## ఘటనను తీవ్రంగా ఖండించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ

## ఇది ఉగ్రవాద చర్యేనని ప్రకటించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం




**సిడ్నీడిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్.**
ఆస్ట్రేలియాలోని సిడ్నీలో గల ప్రఖ్యాత బాండీ బీచ్‌లో ఘోర ఉగ్రదాడి జరిగింది. యూదుల పండుగ అయిన 'హనుక్కా' తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఆదివారం జరిగిన ఈ ఘటనలో ఒక ఉగ్రవాదితో సహా 12 మంది మృతి చెందగా, ఇద్దరు పోలీసులతో కలిపి 29 మంది గాయపడ్డారు. ఈ దాడిని భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను న్యూ సౌత్ వేల్స్ పోలీసులు ఉగ్రవాద చర్యగా ప్రకటించారు. దాడికి పాల్పడిన వారిలో ఒకరిని సిడ్నీకి చెందిన నవీద్ అక్రమ్‌గా గుర్తించినట్లు ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఏబీసీ) న్యూస్ తెలిపింది. ప్రస్తుతం ఇద్దరు అనుమానితులు పోలీసుల అదుపులో ఉన్నారు. ఆ ప్రాంతంలో ఇంకా పోలీస్ ఆపరేషన్ కొనసాగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ దాడిపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఆస్ట్రేలియాలోని బాండి బీచ్ వద్ద, యూదుల పండుగ అయిన హనుక్కా తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిని లక్ష్యంగా చేసుకుని ఈరోజు జరిగిన ఘోర ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. భారత ప్రజల తరఫున, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విషాద సమయంలో ఆస్ట్రేలియా ప్రజలకు మేం అండగా ఉంటాం. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించని భారతదేశం, అన్ని రూపాల్లోని ఉగ్రవాదంపై జరిగే పోరాటానికి సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది" అని ట్వీట్ చేశారు.
ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ దీనిని విధ్వంసకర ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. ఇది జాతి విద్వేషంతో యూదు సమాజంపై చేసిన దాడి అని, ప్రతి ఆస్ట్రేలియన్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. దేశంలో ఇలాంటి ద్వేషానికి, హింసకు తావులేదని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# మళ్ళీ హస్తానికే..!

(మొదటి పేజి తరువాయి)
ఆదివారం జరిగిన పోలింగ్‌లో 3,911 సర్పంచ్ స్థానాలకు 12,782 మంది, 29,917 వార్డు స్థానాలకు 71,071 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. తుది వార్తలు అందే సమయానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 2,241 స్థానాల్లో గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులు 1,186 స్థానాల్లో గెలిచారు. బీజేపీ 268 చోట్ల, ఇతరులు 624 స్థానాల్లో విజయం సాధించారు. నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, కామారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్ సత్తా చాటింది. ఆ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గణనీయ సంఖ్యలో గెలుపొందారు. సిద్దిపేట, కుమరంభీం ఆసిఫాబాద్, కరీంనగర్ జిల్లాల్లో బీఆర్ఎస్ ఆధిక్యాన్ని కనబర్చింది.
మెదక్, రంగారెడ్డి, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఆ పార్టీ మద్దతు దారులు గట్టి పోటీ ఇచ్చారు. నిర్మల్ జిల్లాలో అనూహ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వెనక్కి నెట్టి బీజేపీ మద్దతుదారులు మెజార్టీ స్థానాలను దక్కించుకున్నారు. అదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్‌కు బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. జగిత్యాల, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో ఆ పార్టీ అభ్యర్థులు రెండంకెల మార్కును దాటారు. మొదటి రెండు విడతల్లో కాంగ్రెస్ అభ్యర్థు లు మెజార్టీ స్థానాలను దక్కించుకోగా, బీఆర్ఎస్ రెండవ స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ గెలిచిన 80 శాతానికి పైగా స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు రెండవ స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి స్థానాలను ఇండిపెండెంట్లు 15 శాతం, బీజేపీ 5 శాతంగా నిలిచారు. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ 50 శాతం వరకు స్థానాలు దక్కించుకోగా, బీఆర్ఎస్ 25 శాతం, ఇతరులు 25 శాతం స్థానాల్లో పాగా వేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, మరో మూడేండ్లు గడువున్న నేపథ్యంలో ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. చివరి విడతలోనూ మొదటి, రెండో విడత ఫలితాలే పునరావృతం అవుతాయని భావిస్తున్నారు.

**రెండో విడతలో పెరిగిన పోలింగ్**
రెండోదశ పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ శాతం స్వల్పంగా పెరిగింది. మొదటి విడతలో 84.28 శాతం నమోదు కాగా, ఈ సారి 1.58 శాతం పెరిగి 85.86 శాతంగా నమోదైంది. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల సంఘం రెండో దశ పోలింగ్ వివరాలను వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడతలో 193 మండలాల్లోని 3,911 పంచాయతీలు, 71,071 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 91.72 శాతం, ఆ తర్వాత ఖమ్మం జిల్లాలో 91.21, సూర్యపేటలో 89.56, మెదక్‌లో 88.80 శాతం పోలింగ్ నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. అత్యల్పంగా నిజామాబాద్ జిల్లాలో 76.71 శాతం, ఆ తర్వాత జగిత్యాలలో 76.34, భద్రాది కొత్తగూడెంలో 82.65, నిర్మల్‌లో 82.67 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు కొంత మందకొడిగా సాగింది. మొదటి రెండు గంటల్లో 22.54 పోలింగ్ నమోదు కాగా, అ తర్వాత 9 నుంచి 11 గంటల వరకు 56.71 శాతం ఓటింగ్ నమోదైంది. 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చివరి వరకు మొత్తం 85.86 శాతానికి చేరుకుంది. ఏకగ్రీవం, నామినేషన్ దాఖలు కాని గ్రామాలను మినహాయిస్తే మొత్తం 54,40,339 మంది ఓటర్లకు గాను 46,70,972 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 22,77,902 మంది పురుషులు (85.71 శాతం), 23,93,010 మంది మహిళలు (86 శాతం), 60 మంది ఇతరులు (41.96 శాతం) ఓటింగ్‌లో పాల్గొన్నారని ఎన్నికల సంఘం తెలిపింది.

# సీనియర్ అధికారుల ఆదేశాల మేరకే ట్యాపింగ్

(మొదటి పేజి తరువాయి)
ప్రశ్నిస్తున్న విషయం విదితమే. ఏడు రోజుల పాటు కస్టడీకి సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో సాగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారాన్ని నిగ్గు తేల్చడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్న సిట్ అధికారులు.. ఎస్ఐబీ మాజీ చీఫ్ నుంచి నిజాలను రాబట్టడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తాము ప్రశ్నించిన నలుగురు పోలీసు అధికారుల నుంచి రాబట్టిన సమాచారంతో పాటు తమ ఫోన్లు ట్యాపింగ్ చేశారని తెలిపిన అనేక మంది బాధితుల నుంచి సేకరించిన సమాచారాన్ని కూడా సిట్ అధికారులు క్రోడీకరించుకొని ప్రశ్నలను రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో ఫోన్‌ట్యాపింగ్ చేసే సమయంలో తాము ఎవరెవరి ఫోన్లను తప్పనిసరిగా ట్యాపింగ్ చేయాల్సి ఉందో సీనియర్ అధికారులతో కూడిన స్క్రీనింగ్ కమిటీకి పంపించాల్సి ఉంటుంది.
వారిచ్చిన గ్రీన్ సిగల్ మేరకే ట్యాపింగ్ వ్యవహారాన్ని ఎస్ఐబీ అధికారులు ముందుకు నడిపించడం జరుగుతుంది. అయితే బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో నడిచిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారమంతా రాజకీయ ప్రేరేపణతోనే జరిగిందనీ, అప్పటి ప్రభుత్వంలో ఉన్న కీలక నేతల ఆదేశాల మేరకే ప్రభాకర్‌రావు ఫోన్‌ట్యాపింగ్‌లను సాగించారని సిట్ ఇప్పటి వరకు సేకరించిన సమాచారాన్ని బట్టి అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో మూడో రోజు ప్రశ్నలలో ఈ ఫోన్‌ట్యాపింగ్‌ను సాగించడానికి వెనుక ఎవరి హస్తమున్నదనేది తేల్చడానికి సిట్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఆ సమయంలో ఉన్న తన సీనియర్ అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్‌లు చేశామనీ, అది కూడా చట్ట వ్యతిరేకుల పైనే ఎక్కువగా దృష్టిని సారించామని ప్రభాకర్‌రావు సమాధానాలిచ్చినట్టు సమాచారం. ఈ సందర్భంగా కొందరు రాజకీయ ప్రముఖుల ఫోన్లను ఎందుకు ట్యాపింగ్ చేశారనే విషయంలో మాజీ ఐజీ నుంచి నేరుగా సమాధానాలు రాలేదని తెలిసింది. మరికొన్ని ప్రశ్నలకు పొంతన లేని సమాధానాలు కూడా ఆయన ఇచ్చినట్టు సమాచారం. కాగా సుప్రీంకోర్టు ఆదేశాలనుసారం ప్రభాకర్‌రావుకు ఆయన నివాసం నుంచే భోజనంతో పాటు ఆయనకు అవసరమైన ట్యాబ్లెట్లు తెప్పించి ఆయనకు ఇస్తున్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుకు నేడే ఆఖరి గడువు..

**అమరావతి డిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్.**




ఏపీలోని రేషన్‌కార్డుదారులకు అధికారులు కీలక సూచన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తున్న క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను ఉచితంగా పొందేందుకు నేడే చివరి అవకాశమని స్పష్టం చేశారు. ఈ గడువులోగా కార్డులు తీసుకోకపోతే, ఆ తర్వాత రుసుము చెల్లించి పొందాల్సి ఉంటుందని తెలిపారు. గడువుకు ఇంకొక్క రోజే మిగిలి ఉండటంతో ఇంకా కార్డులు తీసుకోని లబ్ధిదారులు వెంటనే తమ సచివాలయాలను సంప్రదించాలని తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. గడువు ముగిసిన తర్వాత కార్డు పొందాలంటే రూ.200 చెల్లించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. జిల్లాలో మొత్తం 6,14,000 రేషన్ కార్డులు ఉండగా, ఇప్పటికే 95.5 శాతం అంటే 5,87,000 కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్రంలోనే తొలివిడత పంపిణీలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. ఇంకా 27,000 కార్డులు పంపిణీ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. కొంతమంది లబ్ధిదారులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వల్ల సిబ్బంది ఇంటింటికీ తిరిగినా వంద శాతం పంపిణీ పూర్తి కాలేకపోతోందని చెబుతున్నారు. గడువులోగా తీసుకోని కార్డులను కమిషనరేట్‌కు తిప్పి పంపుతామని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని, డిసెంబర్ నుంచి సరుకులు తీసుకుంటున్న లబ్ధిదారులకు ఇంకా స్మార్ట్ కార్డులు అందలేదు. ఉచిత పంపిణీ గడువు రేపటితో ముగియనుండటంతో తమ పరిస్థితి ఏంటని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం : కవిత

(మొదటి పేజి తరువాయి)
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత హైదరాబాద్‌లో బస్సుల సంఖ్యను 7500 నుంచి 3500కు తగ్గించారని కవిత ఆరోపించారు. కోటి మందికి పైగా జనాభా ఉన్న నగరంలో బస్సులు తగ్గించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ప్రజా రవాణా వ్యవస్థ లేకుండా హైదరాబాద్‌ను విశ్వనగరంగా ఎలా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్టోబర్ 25 నుంచి 'జనంబాట' పేరుతో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు కవిత వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వీధికుక్కల బెడద ఎక్కువైందని, పారిశుద్ధ్య కార్మికుల కొరతతో చెత్త పేరుకుపోతోందని కవిత అన్నారు. సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులతో పాటు, అంబర్‌పేట-ముషీరాబాద్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నగర ప్రజలకు కొండపోచమ్మ సాగర్ నుంచి తాగునీరు అందించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆమె కోరారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

(మొదటి పేజి తరువాయి)
ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నియామకానికి ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. "బీజేపీ పార్లమెంటరీ బోర్డు, బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్ నబీన్‌ను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది" అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రస్తుతం నితిన్ నబీన్ బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు ఆయనకు జాతీయ స్థాయిలో పార్టీ బాధ్యతలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ఈ నియామకం ముఖ్యమైనదిగా భావిస్తున్నారు. ఇప్పటివరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా కొనసాగిన సంగతి తెలిసిందే. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి నితిన్ నబిన్ నియమితులయ్యారు. ఈ నియామకంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. నితిన్ నబిన్‌ను కష్టపడి పనిచేసే కార్యకర్తగా, యువ నాయకుడిగా మోదీ అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "నితిన్ నబిన్ జీ కష్టపడి పనిచేసే కార్యకర్తగా తనను తాను నిరూపించుకున్నారు. ఆయనకు సంస్థాగతంగా అపారమైన అనుభవం ఉంది. బీహార్‌లో పలుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయన రికార్డు ఆకట్టుకుంటుంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఆయన ఎంతో శ్రద్ధగా పనిచేశారు" అని కొనియాడారు. "నితిన్ నబిన్ వినయపూర్వక స్వభావం, క్షేత్రస్థాయిలో పనిచేసే శైలి అందరికీ తెలిసిందే. రానున్న కాలంలో ఆయన శక్తి, అంకితభావం మన పార్టీని మరింత బలోపేతం చేస్తాయని నేను విశ్వసిస్తున్నాను. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టినందుకు ఆయనకు నా శుభాకాంక్షలు" అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**విజయవాడ (అమరావతి), డిసెంబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):**
శ్రీ సత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో మంత్రి ఫోన్ మాట్లాడుతూ హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుకు పైగా రావడానికి కారణాలు తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన ఆదివారం విడుదల చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజ వర్గం ఓడీ చెరువు మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లో లక్ష్మీనరసింహా తొమ్మిదో తరగతి, భార్గవ్ ఎనిమిదో తరగతి చదువుతున్నారు. హాస్టల్ సమీపంలోని బైపాస్ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న మండపానికి ప్రసాదం కోసం వంట పాత్రలతో వెళ్లారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న కారు ఇద్దరు విద్యార్థులను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మీ నరసింహా తలకు బలమైన గాయం కావడంతో అనంతపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరో విద్యార్థి భార్గవ్ ను కదిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు. ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలన్నారు. వంట పాత్రలిచ్చి ప్రసాదం ఎవరు తీసుకు రమ్మనారో తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుపైకి ఎందుకొచ్చారని డీఎస్సీడబ్ల్యూవో రెడ్డి బాలాజీని మంత్రి ఫోన్ లో ప్రశ్నించారు. తక్షణమే గాయడిన విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారమందించాలని, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు

# అనకాపల్లిలో బార్క్ భారీ క్యాంపస్

(మొదటి పేజి తరువాయి)
ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 1,200 హెక్టార్లకు పైగా రెవెన్యూ భూమిని సేకరించారు. దీనికి అదనంగా అవసరమైన 148.15 హెక్టార్ల అటవీ భూమిని బదలాయించేందుకు బార్క్ చేసిన ప్రతిపాదనకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ పరిధిలోని నిపుణుల కమిటీ ఇటీవల సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ప్రాజెక్టు ప్రణాళికలో ఈ అటవీ భూమి అత్యంత కీలకం కావడంతో, ఈ అనుమతితో పనులకు తొలి అడ్డంకి తొలగిపోయింది. దేశీయంగా అణు ఆవిష్కరణలు, స్వచ్ఛ ఇంధన వనరులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. అణు పరిశోధనలు, రియాక్టర్ల అభివృద్ధి, నూతన ఇంధన సాంకేతికతలలో బార్క్ విస్తరిస్తున్న పాత్రకు ఈ కొత్త క్యాంపస్ ఊతమిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే భారత్ స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల (%బావీ=ం%) డిజైన్, అభివృద్ధి పనులను బార్క్ ప్రారంభించిందని కేంద్రం ఈ మధ్యే పార్లమెంటుకు తెలియజేసింది. మరోవైపు, రష్యాకు చెందిన రోసటామ్‌తో కలిసి చిన్న, పెద్ద అణు విద్యుత్ ప్రాజెక్టులపై సహకారం కోసం భారత అణుశక్తి విభాగం చర్చలు జరుపుతోంది.

# ఓట్ల దొంగ..గద్దె దిగు

(మొదటి పేజి తరువాయి)
ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి.. బీజేపీ కోసం పనిచేస్తున్నారని రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. "సత్యానికి, అసత్యానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో ఎన్నికల సంఘం బీజేపీ వైపు నిలబడింది. బీజేపీ ఎన్నికల సమయంలో రూ.10,000 పంపిణీ చేసినా ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అని ఆయన విమర్శించారు. తాము సత్యం వైపు నిలబడి నరేంద్ర మోదీ-ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ధీమా వ్యక్తం చేశారు.
"అధికారం ఉన్నవారినే ప్రపంచం గౌరవిస్తుందని, సత్యానికి విలువ లేదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ భావన. కానీ మా సిద్ధాంతం ప్రకారం సత్యమే అత్యంత ముఖ్యమైనది. ఆ సత్యంతోనే మేము మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని దేశం నుంచి తొలగిస్తాం" అని రాహుల్ ప్రతిజ్ఞ చేశారు.
బీహార్‌లో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'తో ప్రారంభమైన 'ఓట్ల చోరీ' ప్రచారాన్ని దేశవ్యాప్తంగా ఉద్ధృతం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. గతంలో కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో ఓట్ల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ ఆరోపించగా, ఈసీ వాటిని నిరాధారమైనవని కొట్టిపారేసింది. 2026లో అసోం, కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఈ అంశాన్ని సజీవంగా ఉంచాలని కాంగ్రెస్ భావిస్తోంది.

# నారా బ్రహ్మణికి ప్రతిష్ఠాత్మక అవార్డు..

## భర్తగా గర్విస్తున్నానంటూ మంత్రి లోకేశ్ ప్రశంసలు

**అమరావతి డిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్.**




ఏపీ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రహ్మణి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ వ్యాపార మ్యాగజైన్ 'బిజినెస్ టుడే' ఏటా ప్రకటించే 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' పురస్కారం ఆమెను వరించింది. వ్యాపార రంగంలో మహిళల నాయకత్వ పటిమను, సంస్థల అభివృద్ధిలో వారి పాత్రను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేస్తారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ విస్తరణ, బ్రాండ్ విలువను పెంచడం, రైతులతో అనుసంధానం కావడం వంటి అంశాల్లో బ్రహ్మణి తనదైన ముద్ర వేశారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటూ, ఆధునిక సాంకేతికతను జోడిస్తూ సంస్థ పురోగతిలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కృషికి గుర్తింపుగానే ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. ఈ విజయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా తన భార్యను అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. "భర్తగా గర్విస్తున్నాను. మాటల కన్నా పనితోనే సమాధానం చెప్పడం, నిశ్శబ్దంగా సంస్థలను నిర్మించడం బ్రాహ్మణి నాయకత్వ పటిమకు నిదర్శనం" అని ఆయన ప్రశంసించారు. కుటుంబ, వ్యాపార బాధ్యతలను సమర్థంగా సమన్వయం చేస్తూ నారా బ్రహ్మణి ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పురస్కారం ఆమె వ్యక్తిగత విజయమే కాకుండా, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేసింది.

## శిశుగృహాలో ఖాళీ పోస్టుల దరఖాస్తుకు ముగిసిన గడువు

**ఆరు పోస్టులకు 117 దరఖాస్తులు -ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీ చల్లా లలిత వెల్లడి**



**అనంతపురం వైద్యం, డిసెంబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం బుడ్డప్పనగర్ లోని శిశుగృహాలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఖాళీ పోస్టుల భర్తీకి సంబంధించి దరఖాస్తు చేసుకునే గడువు ఆదివారంతో ముగిసిందని ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీ చల్లా లలిత తెలిపారు. మొత్తం ఆరు పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా.. గడువు ముగిసే సమయానికి మొత్తం 117 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె వివరించారు. అందులో మేనేజర్/కో-ఆర్డినేటర్ ఒక పోస్టుకు 29 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సోషల్ వర్కర్/ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేటర్ ఒక పోస్టుకు 27 దరఖాస్తులు వచ్చినట్లు లలిత తెలిపారు. స్టాఫ్ నర్స్ ఒక పోస్టుకు 19, ఆయా పోస్టులకు 36, చౌకీదార్ పోస్టుకు ఆరు దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. అయితే డాక్టర్(పార్ట్ టైమ్) పోస్టుకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదని వివరించారు. రెండో శనివారం, ఆదివారం సెలవు రోజులైనా ప్రత్యేకంగా తమ సిబ్బందిని నియమించి దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన నివేదిక కలెక్టర్ ఆనంద్ కు పంపినట్లు తెలిపారు. వాటిని పూర్తిగా పరిశీలించిన తరువాత అన్నీ సక్రమంగా ఉన్న దరఖాస్తులను కలెక్టర్ కు పంపి, ఆయన ఆదేశాల మేరకు ముందుకెళ్తామని ఇంచార్జ్ పీడీ లలిత తెలిపారు.

## సి.ఎస్.ఐ చర్చి బిల్డింగ్ ప్రారంభోత్సవం

**పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**




**అనంతపురం (ఉరవకొండ), డిసెంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):**
ఉరవకొండ పట్టణంలోని సి.ఎస్.ఐ చర్చి బిల్డింగ్ ను ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభోత్సవం చేశారు.ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సి.ఎస్.ఐ చర్చి బిల్డింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందన్నారు. యేసుక్రీస్తు విశ్వాసం, ప్రేమ మనల్ని, సమాజాన్ని నడిపిస్తాయన్నారు. జీసస్ చెప్పిన ప్రేమ సందేశం అందరు క్రిస్టియన్ మానవాళికి స్ఫూర్తిదాయకమని, దాని ద్వారా మరింత మెరుగైన సమాజాన్ని నిర్మించేందుకు ఉపయోగపడుతుందన్నారు. తనకు మేడలు, మిద్దెలు, కోట్లు సంపాదించాలనే ఆశ లేదని, మీ అందరి ప్రేమాభిమానాలు సంపాదిస్తే అది జీవితంలో పెద్ద ఆస్తి అని నేను భావిస్తానన్నారు. ఏ మతమైనా సమాజంలో ఎలా బతకాలనేది చెబుతుందని, పదిమందితో ఎట్లా ఉండాలి అనేది నేర్పుతుందన్నారు.

## త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

**ఆర్డీవో కేశవ నాయుడు**



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి నందు అనేక సంవత్సరాలుగా పనిచేయుచున్న పరిశుద్ధ కార్మికులకు 50 సంవత్సరాలు నిండినాయని, సూపర్వైజర్లకు డిగ్రీ సర్టిఫికెట్ లేదని 57 మంది కార్మికులను తొలగించుచున్నామని కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు చెప్పడంతో దీన్ని వ్యతిరేకిస్తూ గత 41 రోజుగా కార్మికులు ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది. ఆదివారం ఉదయం 7 గంటలకు దాదాపుగా 50 మంది పోలీసులు ఆసుపత్రి దగ్గరికి వచ్చి 16 మంది కార్మికులను టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం కార్మిక సంఘాల నాయకుల విజ్ఞప్తి మేరకు మరల పోలీస్ వారే కార్మికులను తీసుకుని వచ్చి ఆసుపత్రి దగ్గర వదిలేయడం జరిగింది. అందులో భాగంగా పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ ఆసుపత్రి గేటు దగ్గర బైఠాయించి నిరసన తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, బదిలీ మీద వచ్చిన డాక్టర్ మల్లేశ్వరి , మల్లికార్జున్ రెడ్డి పద్మావతి ఏజెన్సీ సూపర్వైజర్లు సాయి తేజ రెడ్డి, హరి కార్మిక సంఘాల నుండి సిఐటియు నాయకులు నాగేంద్ర రామిరెడ్డి ఏటీఎం నాగరాజు, ఐఎఫ్టియు సురేష్ దావీద్ రాజశేఖర్ శెట్టి, ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి , రాయలసీమ విద్యావంతుల వేదిక కార్యదర్శి వెంకటేష్ , ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ నాయకులు ఆర్డీవో కేశవ నాయుడుతో కలిసి అధికారులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్డీవో కేశవ నాయుడు మాట్లాడుతూ పద్మావతి ఏజెన్సీ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు అధికారులతో కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడేంతవరకు ఏ ఒక్క కార్మికుడిని విధుల నుండి తొలగించకూడదని కొత్తవారిని కూడా పని లోకి తీసుకోకూడదని తెలియజేశారు.ఎవరు కూడా ఘర్షణలకు పోవద్దని, త్వరలోనే సమావేశమై కార్మికుల సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్మికులు, నాయకులు వీటిని అంగీకరించారు.

## గుత్తి కోటను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్




**గుత్తి డిసెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని గుత్తి కోటను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ జాతీయ రహదారులు 44 మరియు 67 నుంచి గుత్తి కోటకు రోడ్డు మార్గం పరిశీలించిన జిల్లా కలెక్టర్ గుర్రపుశాలకు దగ్గరగా విటీని పరిశీలించారు. హైదరాబాద్ బెంగళూరు, చెన్నై, హంపి తదితర పట్టణాల నుండి గుత్తి కోటకు ఆనుకొని ఉన్న జాతీయ రహదారుల గుండా ప్రతి నిత్యం కొన్ని వేల వాహనాలు వెళ్తుంటాయి. వాహనాల్లో వెళ్లే వారికి ఒక గంట సేపు సేద తీర్చుకోవడానికి అలాగే గుత్తి కోట లోని పర్యటక ప్రదేశాలను చూసి ఆనందించడానికి , జాతీయ రహదారులకు దగ్గరగా ఉన్న అనువైన ప్రదేశాలను, కోటకు దగ్గర గా ఉండే రహదారిని పరిశీలించి వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో గుత్తి తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడీఓ ప్రభాకర్ నాయక్ ఉప తాహసిల్దార్ సూర్యనారాయణ ఆర్ ఐ హనుమాన్ ప్రసాద్ , గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్, గ్రామ సర్పంచ్ మస్తాన్, మండల సర్వేయర్, వీఆర్వోలు సురేంద్ర రెవిన్యూ సిబ్బంది, మునిసిపల్ సర్వేయర్ మునిసిపల్ సిబ్బంది, సమితి సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మెహతాజ్ కు న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం

**యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ (యుజేఏసి)**



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):**
డీసీఎంఎస్ అధికారుల నిర్లక్ష్యం,గుర్తు తెలియని వ్యక్తుల బెదిరింపుల కారణంగా గానుగ మెహతాజ్ విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం అత్యంత దురదృష్టకరమైన సంఘటనని యుజేఏసి పేర్కొంది.జిల్లా యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో (యుజేఏసి) ఆదివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గానుగ మెహతాజ్ ఆత్మహత్య ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆమె ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, అనంతపురంలో చికిత్స పొందుతున్నారన్నారు. ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని యుజేఏసి సభ్యులు పరామర్శించారు.ఆమెకు న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటామని తెలియజేశారు.

**భయానక నిఘా చర్యలు .. ప్రజాస్వామ్యానికి ముప్పు**
ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిలిపిన గనుగ మెహతాజ్ ఆటోలో మూడు రోజుల పాటు వరుసగా వాయిస్ ట్రాకింగ్ పరికరాలు అమర్చడం అత్యంత ప్రమాదకరమైన విషయ మని తెలిపారు. ఇలాంటి పరికరాలు సాధారణంగా ఉగ్రవాదం, పెద్ద నేర ముఠాల దర్యాప్తుల్లో మాత్రమే వినియోగిస్తారన్నారు. ఒక నిరుపేద మహిళను, ఆమె కుటుంబాన్ని ఇలా నిఘా చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధ మని,ఇది మానవ హక్కులపై దాడి అని యుజేఏసి తీవ్రంగా ఖండించిందన్నారు. దీనితో పాటు ఆమె కుమారుడి మొబైల్ ఫోన్ దొంగతనం కావడం వెనుక కూడా కుట్ర ఉందనే అనుమానాలు బలపడుతున్నాయన్నారు.
ఈ ఘటనలపై ఇప్పటికే 2 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు చేశామన్నారు. ఈ వ్యవహారంలో ఎవరి ఆదేశాలతో ఈ నిఘా జరిగింది? ఎవరు ఈ పరికరాలు అమర్చారు? అన్న ప్రశ్నలకు తక్షణమే సమాధానాలు రావాలని యుజేఏసి డిమాండ్ చేశారు. తొందరలోనే జిల్లా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

**డీసీఎంఎస్ అధికారుల నిర్లక్ష్యం ఆత్మహత్యాయత్నానికి కారణం**
గానుగ మెహతాజ్ గత 12 సంవత్సరాలుగా డీసీఎంఎస్ భూముల్లో నివసిస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు.అయితే సరైన నోటీసులు ఇవ్వకుండా లేకుండా డీసీఎంఎస్ అధికారులు ఆ స్థలాన్ని, ఇతరులకు కేటాయించడం వల్ల, ఆమె స్థానిక ఎమ్మెల్యే గారి వద్దకు, యువ నాయకుడు నారా లోకేష్ కు కూడా ఫిర్యాదు చేసినా లాభం లేక పోయిందన్నారు. 3 టౌన్ సీఐ తీవ్రంగా మందలించటం వల్ల ఆమె తీవ్ర మనస్తాపానికి గురైందని తెలిపారు.ఇదే ఆమె ఆత్మహత్యాయత్నానికి ప్రధాన కారణమని యుజేఏసి స్పష్టం చేసిందన్నారు. కేవలం ఒక వ్యక్తి సమస్య కాదని, పేదల హక్కులను కాల రాసే వ్యవస్థాత్మక అన్యాయానికి ప్రతీక అని యుజేఏసి పేర్కొంది.

**యుజేఏసి డిమాండ్లు వివరాలు ఇలా :**
గానుగ మెహతాజ్ పై జరిగిన నిఘా చర్యలపై స్వతంత్ర, ఉన్నత స్థాయి విచారణ చేయాలి.వాయిస్ ట్రాకింగ్ పరికరాలు అమర్చిన దోషులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.డీసీఎంఎస్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.గానుగ మెహతాజ్ కు న్యాయం, భద్రత, నివాస హక్కు కల్పించాలి.ఈ ఘటనపై జిల్లా ఎస్పీ తక్షణ జోక్యం చేసుకోవాలి అంటూ యుజేఏసి డిమాండ్లు నెరవేరే వరకు తన పోరాటాన్ని ఉధృతం చేస్తుందని తెలియజేశారు. అవసరమైతే జిల్లా స్థాయి ఉద్యమాలు, ధర్నాలు, నిరసనలు చేపడతామని యుజేఏసి ఈ సందర్భంగా హెచ్చరించింది. గానుగ మెహతాజ్ కు న్యాయం జరగాల్సిందే ఇది మా తుదిమాటని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాఫర్ (కన్వీనర్), న్యాయవాది రసూల్, దాదా గాంధీ, రిజ్వాన్, ఖాజా హుస్సేన్, జె.ఎం. బాషా, బంగారు బాషా, చంద్ బాషా, బాబా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల క్రికెట్ విజేత గుంతకల్ రైల్వే ఇంజనీర్స్ జట్టు

**రైల్వే ఇంజనీర్స్ సూపర్ విక్టరీహోరాహోరీ పోరులో రైల్వే ఇంజనీర్స్ 8 పరుగులతో విజయం**

**మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ రమేష్ -బెస్ట్ బౌలర్ అశోక్, బెస్ట్ బ్యాటర్ నాగరాజు**





**అనంతపురం క్రీడలు, డిసెంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):**
ఉద్యోగులకు క్రికెట్ పోటీలు ప్రత్యేకంగా నిర్వహించడం జిల్లాలో ఒక మంచి వాతావరణం తీసుకురావడానికి ఉద్యోగుల ఐక్యతకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుంతకల్ రైల్వే డిఎస్టి ఈగోపికృష్ణ యాదవ్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 20 జట్లు ఉద్యోగులు టోర్నమెంట్లో పాల్గొనడం, ఆడడం అంటే ఉద్యోగులకు ఆటవిడుపుగా ఉపయోగపడుతుందని గోపికృష్ణ యాదవ్ అన్నారు అనంతపురం జిల్లా వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్డిటి క్రీడా మైదానం నందు ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సభ బహుమతులు ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపీ వెట్రల్ క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ రైల్వే డిపార్ట్మెంట్ కు చెందిన గోపి కృష్ణ యాదవ్, డి ఎస్ టి ఈ బి వెంకటేశ్వర్లు, ఏ డి ఎస్ టి ఈ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యుగంధర్, వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు, జాయింట్ సెక్రటరీ శ్రీధర్ సిసిఎస్ సిఐ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత 30 సంవత్సరాలుగా ఉద్యోగస్తులకు ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం వల్ల ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తి ఐక్యతకు ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రతి ఏడాది ఇదే విధంగా నిర్వహించి ఉద్యోగులు అందరూ ఒక వేదిక మీదకు రావడానికి ఎల్లప్పుడూ కృషి చేయాలని మచ్చారామలింగారెడ్డి అన్నారు. సభ అనంతరం విజేతలకు విన్నర్స్ జట్టుకు గుంతకల్ రైల్వేస్ ఇంజనీరింగ్ జట్టుకు మచ్చా రామలింగారెడ్డి ట్రోఫీ అందజేశారు. రన్నర్స్ జట్టు పోలీస్ అనంతపురం పోలీస్ జట్టుకు గుంతకల్ రైల్వే డిపార్ట్మెంట్ కు చెందిన గోపికృష్ణ యాదవ్ బహుమతులు అందజేశారు. ఇతర బహుమతులు యుగంధర్ గుంతకల్ రైల్వే కు చెందిన వెంకటేశ్వర్లు ప్రత్యేక బహుమతులను అందజేయడం జరిగింది.

**8 పరుగులతో సూపర్ విక్టరీ**
ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ 2025 విజేతగా రైల్వే ఇంజనీర్ జట్టు నిలిచింది. హెూరాహెూరీగా జరిగిన మ్యాచ్ లో రైల్వే ఇంజనీర్స్ అనంతపురం పోలీసు లపై 8 పరుగులతో సూపర్ విక్టరీని నమోదు చేసింది. ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లు ఆదివారం అనంత క్రీడా మైదానంలో రైల్వే ఇంజనీర్స్, అనంతపురం పోలీస్ మధ్య జరిగిన మ్యాచ్ లో రైల్వే ఇంజనీర్స్ జట్టు 8 పరుగులతో అనంతపురం పోలీసుల పై విజయం సాధించి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నీ విజేతగా నిలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రైల్వే ఇంజనీర్స్ 20 ఓవర్లలో 179/7 పరుగులు సాధించారు రైల్వే ఇంజనీర్స్ ఓపెనర్ ఓపెనర్లు తేజ (54) నాగరాజు (43) చక్కటి సుభారాంబాన్ని అందించారు. రమేష్ (34), శివ (25), పరుగులు సాధించారు. అనంతపురం పోలీస్ బౌలర్లు షఫీ 3 వికెట్లు, వర్ధన్ ప్రభు చెరో ఒక్కొక వికెట్ పడగొట్టారు. అనంతపురం పోలీసు జట్టు జట్టు 19.3 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతపురం పోలీస్ బ్యాటర్లు వర్ధన్ (77) ప్రభు (42) చివరి దాకా పోరాడిన పోలీస్ జట్టు విజయం సాధించలేకపోయింది. రైల్వే ఇంజనీర్స్ బౌలర్లు శ్రీధర్ 2, అశోక్ 2, రమేష్ 2 శివ 2 వికెట్లు తీసుకున్నారు. ఫాదర్ ఫెర్రర్ క్రికెట్ టోర్నీ ఫైనల్ లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా రమేష్, బెస్ట్ బౌలర్ గా అశోక్, బెస్ట్ బ్యాటర్ గా నాగరాజు నిలిచారు.

## ఆదోని జిల్లా ప్రజల గుండెచప్పుడు

**- ఆదోని జిల్లా చేయాల్సిందే -జిల్లా పార్లమెంట్ సమన్వయ కర్త బుట్టా రేణుక**

**ఆదోని జిల్లా కోసం ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కూడలి లో విద్యార్థి వామపక్ష ప్రజా సంఘాలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం.**





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 14,(రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మిగనూరు విద్యార్థి, యువజన, వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్సార్ సర్కిల్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు (నాలుగో రోజు) ఆదోని ప్రాంత ప్రజల న్యాయ సాధన లక్ష్యంగా మారాయి. ఈ శాంతియుత పోరాటానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా పార్లమెంటరీ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్ట శివ నీలకంఠ , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కేఆర్ మురహరి రెడ్డి గారితో పార్టీ శ్రేణులు మద్దతు తెలియజేశారు.దీక్షలో కూర్చున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సత్యన్నా ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బాలరాజు పట్టణ కార్యదర్శి బాబు రైతు కూలీ సంఘం నాయకులు ఎల్లప్ప జేఏసీ నాయకులు బతకన్నా సత్యనారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు కృష్ణ రఘునాథ కాజా ఆఫ్రిది గార్లకు నిమ్మరసం అందజేస్తూ, ఈ ఉద్యమాన్ని ప్రజాస్వామ్య ఆకాంక్షల ప్రతీకంగా పేర్కొన్నారు.దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న ఆదోని ప్రాంత ప్రజల న్యాయమైన హక్కుల సాధన కోసం విద్యార్థులు, యువజనులు, వామపక్ష నాయకులు ముందుండి పోరాట పథంలోకి రావడం గర్వకారణమని బుట్టా రేణుక అన్నారు. “ప్రాంత అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం, యువత భవిష్యత్తు కోసం ఆదోని జిల్లాగా ఏర్పడాలనే డిమాండ్ ప్రజల గుండె చప్పుడుగా మారింది. ఈ ఉద్యమం కేవలం విద్యార్థుల పోరాటం మాత్రమే కాదు, సమస్త ఆదోని ప్రాంత ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం” అని ఆమె స్పష్టం చేశారు.ప్రస్తుత అధికార పార్టీ నేతలు ఆదోని జిల్లా ఏర్పాటు ఇష్టపడకపోవడంతో ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ, ఎమ్మిగనూరు నియోజవర్గం కావాలని, పత్తికొండ నియోజవర్గం కావాలని చెబుతూ జిల్లా ఏర్పాటుకు అడ్డుపడుతున్నారని బుట్టా రేణుక ఎత్తిచూపారు.ఇలాంటి ప్రయత్నాలు ప్రజలు తిప్పికొడతారు రిలే నిరాహార దీక్షల్లో ముఖ్యమైన విద్యార్థి, యువజన, ప్రజా, వామపక్ష సంఘాల నేతలు మొహరంగా ఆదోని జిల్లా కావాలని పోరాడుతున్నారు. ఈ ప్రజా అభిప్రాయానికి మేము కట్టుబడి ఉంటామని, వైసిపి ప్రజల వెంట నడుస్తుందని” అని ఆమె మొగ్గు చూపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి నజీర్ అహ్మద్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి, నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మధుబాబు, జిల్లా మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, జిల్లా చేనేత అధ్యక్షులు శివప్రసాద్, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బి బసిరెడ్డి, చేనేత నియోజవర్గ అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ, 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి, 15వ వార్డ్ ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, పట్టణ కార్యదర్శి గురువ మా భాష, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బోయ బజారి, నాయకులు రామకృష్ణ, ఉరుకుంద గౌడ్, వీరాంజనేయులు, ఇబ్రహీం, ఎమ్మిగనూరు మండల గోనెగండ్ల మండల, నందవరం మండల మరియు పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి జీర్ణించుకోలేక విమర్శలు

## మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ప్రభుత్వ విప్ సౌమ్య ధ్వజమెత్తారు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, డిసెంబర్ 14 :(రిపబ్లిక్ న్యూస్)**
2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును ఇంకా జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు అవాస్తవ, అర్థంలేని విమర్శలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం నందిగామ లోని తన కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 27 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో ప్రజలు ఎవరిని గెలిపించారో కూడా గుర్తించలేని స్థితిలో మాజీ ఎమ్మెల్యే ఉన్నారని ఆమె విమర్శించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే ఎవరో తెలియదంటూ మాట్లాడటం ఆయన రాజకీయ స్థాయిని తెలియజేస్తోందన్నారు .ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలపై ముఖ్యమంత్రిని, మంత్రులను కలవడాన్ని కూడా వివాదం చేయడం సరికాదని సౌమ్య పేర్కొన్నారు. రైతు సమస్యలపై మార్కెట్ కమిటీల ప్రతినిధులు



మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇవ్వడాన్ని కూడా తప్పుబట్టడం అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా నేత అని ఆమె తెలిపారు.మాజీ ఎమ్మెల్యే పాలనలో వంద పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని సౌమ్య ఆరోపించారు. ఆసుపత్రి కోసం ఒక్క సెంటు స్థలం కూడా కొనకుండా శంకుస్థాపన చేయడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవనం కోసం స్థలం కొనుగోలు చేయలేదని, అందుకే ఇప్పటికీ తరగతులు ప్రారంభం కాలేదని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కేంద్రీయ విద్యాలయానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసి రహదారి నిర్మాణం చేపట్టిందని, ఐదేళ్లలోనే విద్యాలయాన్ని ప్రారంభిస్తామని సౌమ్య స్పష్టం చేశారు. పీపీపీ విధానం అంటే ప్రైవేటీకరణ కాదని, ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ మౌలిక వసతులను వేగంగా నిర్మించడమేనని ఆమె తెలిపారు. వాస్తవాలు అర్థం చేసుకోకుండా ప్రజల్లో అపోహలు రేకెత్తించడం తగదని అన్నారు. కూటమి పాలనలో నియోజకవర్గంలో వ్యవసాయం, సంక్షేమం, మౌలిక వసతుల రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందని సౌమ్య వివరించారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం, అన్న కాంటీన్ పునరుద్ధరణ, పెన్షన్ల పంపిణీ, రహదారులు, వాటర్ ప్రాజెక్టు, వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి వంటి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అవాస్తవ విమర్శలు కొనసాగిస్తే తగిన విధంగా స్పందిస్తామని ఆమె హెచ్చరించారు.

# సమాజం బలపడాలంటే ఐక్యమత్యంతో అందరూ ముందుకు సాగాలి : ముక్కా వరలక్ష్మి









**ఓబులవారిపల్లి డిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం ముక్కు వారి పల్లి పంచాయతీ లోని టిటిడి కళ్యాణమండపంలో హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు ఆమె ఎలాయపల్లి పంచాయతీలోని చిన్మయారణ్య ఆశ్రమం పూజనీయులు స్వామిని శ్రేయనంద సరస్వతి పాల్గొనడం జరిగినది, ఆమెను వరలక్ష్మి శాలువాకప్పిఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ కుటుంబ వ్యవస్థ దేవాలయ వ్యవస్థ సమసమాజ సమానతలే సమాజానికి మూలస్తంబాలని, మనిషి సాటి మనిషి పట్ల జాలి దయ తోముందుకు సాగితే ఐకమత్యం బలపడుతుందన్నారు మనమంతా హిందువులం, బందువులం, మనుషులంతా ఒక్కటే అనే భావంతో ముందుకు సాగితే అప్పుడే సమాజం మరింత బలపడుతుందని, అప్పుడే హిందూధర్మ సమ్మేళన లక్ష్యం నెరవేరుతుందన్నారుహిందూ ధర్మం, హిందూ సంస్కృతి భారతదేశానికి ఆత్మ అని స్వామి వివేకానంద ప్రపంచానికి చాటి చెప్పిన ఆదర్శాలను మనం ప్రజల్లో మరింత బలంగా నిలిపే లక్ష్యంతో ఈ హిందూ ధర్మ సమ్మేళనాన్ని నిర్వహించడం జరిగిందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భావానికి వందేళ్లు పూర్తవుతున్న ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకుని హిందూ సమాజ ఐక్యతను చాటేలా ఈ కార్యక్రమాన్ని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఏర్పాటు చేయడం జరిగిందిస్వామిని శ్రేయనంద సరస్వతి మాట్లాడుతూహిందూ ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.ఇలాంటి హిందూ ధర్మ సమ్మేళనాలు హిందూ సమాజాన్ని ఒక్కతాటిపైకి తెచ్చేందుకు దోహదపడతాయని, యువతలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని ఆమె పేర్కొన్నారు. వక్తలు, పెద్దలు కనికంటి రెడ్డప్ప హిందూధర్మ సమ్మేళనం పై అయన చేసిన హిందూ ఐక్యతపై ప్రేరణత్మక ప్రసంగానికి సమ్మేళన సభలో చెప్పట్లు మార్మ్రోగాయి కార్యక్రమం అనంతరం చిన్నారులు హైందవ మత సాంప్రదాయ విలువలు తెలియచేసే విధంగా నృత్య ప్రదర్శనను చేశారు.అనంతరం ఈ హిందూధర్మ సమ్మేళన సభకు పలు ప్రాంతాలనుండి 300 మంది విచ్చేయడం జరిగినది అందరికి భోజన సదు పాయలు కల్పించడం జరిగినది సమావేశానికి హాజరైన అందరూ ఆమె మంచి తనానికి మానవత్వనికి దన్యవాదములు తెలియజేసారు

# నిర్లక్ష్య డ్రైవింగ్ తోవిద్యార్థి కాలు విరిగి పోవడానికి కారణమైన విక్టరి స్కూల్ బస్సులని స్కూల్ ని సీజ్ చేయాలి.

**ఓబులవారిపల్లి డిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్.**
విక్టరీ స్కూల్ బస్సు కింద పడి తోడ విరిగిపోయిన 7 తరగతి విద్యార్థిని ఆదుకోవాలి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్కూలుని బస్సులని సీజ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశారు ఆరోగ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థి దగ్గర పోయి వారి పేరెంట్స్ ను పరామర్శిచారు విద్యార్థి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం జరిగేవరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం కార్యదర్శి ఎం జయరామయ్య ఉపాధ్యక్షులు కే వెంకటరమణ పరామర్శిస్తూ మెరుగైన వైద్యం చేయించాలని కోరారు అలాగే మూడు రోజులు కూడా కాలేదు అప్పుడే డిశ్చార్జ్ చేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నా యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది వారి తల్లిదండ్రులను కూడా బెదిరిస్తున్నట్టు ఉందని,దయవుంచి ముక్కుపుచ్చలారని ఆ విద్యార్థికి



న్యాయం జరిగేంత వరకు అన్ని ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాలు కలిసి రావాలని వారికీ అయన పిలుపునిచ్చారు ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటన నిన్న బాల్రెడ్డిపల్లి పంచాయతీ లోని బాలాజీ నగర్ కు చెందిన నలమల యూవకాంత్ శుక్రవారం రోజు బడికి పోతూ స్కూల్ వ్యాను డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా వ్యాన్ ఎక్కబోతున్న విద్యార్థి పైకి దూసుకురవడంతో ఎడమ తొడ విరిగిపోయి అవిద్యర్థి ఆసుపత్రి పాలు కావడం జరిగినది విక్టరీ స్కూల్ యాజమాన్యం ఇంతవరకు స్పందించకపోవడం చాలా దారుణంగా ఉందన్నారు నిర్లక్ష్యంగా వ్యవహరించిన విక్టరీ స్కూలును సీజ్ చేయాలని అలాగే వారి కుటుంబాలని 50 లక్షల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు అలాగే కోడూరు టౌన్ లోని అన్ని స్కూలు బస్సులకు సంబంధించి ఆర్టివో బస్సు లను చెక్ చేయకుండా మామూళ్ల మత్తులో మునిగిపోయినట్లు ఉన్నారని స్కూలు బస్సులు కండిషన్లో ఉన్నాయా లేవో పర్యవేక్షణ చేయకపోవడందారుణం అన్నారు కోడూరు నియోజకవర్గంలో ఉన్న అన్ని స్కూల్ బస్సులను ఒకసారి పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు వారి కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో న్యాయం కోసం సోమవారం ఆ విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి స్కూల్ దగ్గర ఆందోళన చేస్తామని హెచ్చరించారు

# డిసెంబర్ 31 నే జనవరి పెన్షన్ పంపిణీ చేయాలి.

## గ్రామ సచివాలయ ఉద్యోగులు రిక్వెస్ట్.

**అమరావతి డిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్.**
ఆంధ్రప్రదేశ్ లో కూటమి సర్కార్ నెలవారీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ప్రతీ నెల ఒకటో తేదీ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయిస్తోంది. గతంలో వాలంటీర్లు పంపిణీ చేసిన ఈ పెన్షన్లను కూటమి సర్కార్ వచ్చాక మాత్రం సచివాలయ ఉద్యోగులకు అప్పగించారు.
అయితే ప్రతీ నెల ఒకటో తేదీనే ఇస్తున్నా.. ఒక్కో సారి పరిస్థితుల ఆధారంగా మార్పులు చేర్పులు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఈసారి కూడా కొత్త ఏడాది 2026లో జనవరి పెన్షన్లు ఒకరోజు ముందే అందే అవకాశాలున్నాయి.జనవరి ఒకటో తేదీ కొత్త ఏడాది వేడుకల సందర్భంగా, ఒక రోజు ముందుగానే అంటే డిసెంబర్ 31వ తేదీనే పింఛన్ల పంపిణీ చేసేందుకు అవకాశం కల్పించాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మిగిలిన పింఛన్లను మాత్రం జనవరి 2వ తేదీ పంపిణీ చేసేలా చూడాలని ప్రభుత్వాన్ని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు కోరారు. కొత్త సంవత్సరం సందర్భంగా వేడుకల్లో ఉద్యోగులు పాల్గొనేందుకు ఈ మేరకు అవకాశం కలుగుతుందని వారు చెప్తున్నారు. గతేడాది కూడా ఇలాగే కొత్త సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31న పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని, ఈసారి కూడా ఆ సంప్రదాయన్ని కొనసాగించాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు కోరుతున్నారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం యునైటెడ్ వెల్ఫేర్ జీఎస్ డబ్ల్యూఎస్ కోరుతోంది. అయితే ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ఇప్పటికే పలుమార్లు ఇలా ఒకటో తేదీ పెన్షన్ల పంపిణీ నిబంధనల్లో మార్పులు చేసి వెసులుబాట్లు కల్పించిన సందర్భాలు ఉన్నాయి. దీంతో ఈసారి కూడా ఉద్యోగులు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.

# జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా అడుసుమల్లి ప్రభాకర్ నియామకం





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డిసెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)**జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మల్లెల సీతమ్మ ని, వైస్ చైర్మన్‌గా జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామానికి చెందిన అడుసుమల్లి ప్రభాకర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్‌గా నియమితులైన అడుసుమల్లి ప్రభాకర్ జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ను, శ్రీరాం చిన్నబాబు ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), శ్రీరాం చిన్నబాబు ప్రభాకర్ ను అభినందించి, రైతుల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బండిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వ్యాఖ్యలు అశోభనీయం

## తంగిరాల సౌమ్య మాటలను ఖండించిన మాజీ ఎమ్మెల్యే డా. జగన్ మోహన్ రావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, డిసెంబరు 14:(రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేసిన వ్యాఖ్యలు అశోభనీయ మని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు విమర్శించారు. ఆదివారం నందిగామ పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎమ్మెల్యే పవర్‌ను అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణా, అవినీతి సంపాదన కోసం కాకుండా ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందుల పరిష్కారానికి వినియోగించాల న్నారు. సమస్యలు పరిష్కరించడంలో శక్తి చూపించలేని వారు రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తంగిరాల సౌమ్య పలుమార్లు అనుచిత పదజాలాన్ని ఉపయోగించారని గుర్తు చేశారు. అప్పట్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఒకసారి పరిశీలించుకోవాలని సూచించారు

# నేటి నుంచి మండలంలో ఉలవలు పంపిణీ

**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 13 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలంలో ఈనెల 15 నుంచి ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఉలవలను పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలిపారు. మండలానికి ప్రభుత్వం 200 క్వింటాళ్లు ఉలవలు ప్రత్యామ్నాయ పంటగా కేటాయించిందన్నారు.రైతు సేవా కేంద్రాల్లో 10 కిలోల ఉలవలు ప్రభుత్వ సబ్సిడీ 80% పోను రూ 112 లు చెల్లించి తీసుకెళ్లాలన్నారు కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు అధికారులకు ఇచ్చి ఉలవలను పొందవచ్చునున్నారు.



# పూర్వపు నేస్తాల అపూర్వ కలయిక



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్** పూర్వపు నేస్తాలు కలయిక అపూర్వంగా జరిగింది. చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో 1993-94 శక్తి క్షేత్రం బోయకొండలో కలుసుకున్నారు అమ్మవారి దర్శనం చేసుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకున్నారు. సమాజంతో పాటు తమ సమూహంలో ఉన్న స్నేహితులకు ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించే విధంగా చర్చించుకున్నారు.. ముఖ్యంగా విద్య వైద్యం పట్ల సమస్యలు ఉంటే పరిష్కరించుకునే మార్గాలను అన్వేషించారు అనంతరం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకుని పూర్వం స్నేహపు విషయాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ఉన్నత పాఠశాల 1993-94 పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుమ్మితం తాండ గ్రామంలో ఉప సర్పంచ్ శివ గృహం నందు సుంకులమ్మ ను చేయగా ఉప సర్పంచ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా టిడిపి మండల కన్వీనర్ నాగిరెడ్డి



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం రోజు,ఓర్వకల్లు మండలం గుమ్మితం తాండ గ్రామంలో ఉపసర్పంచ్ శివ గృహంలో నిర్వహించిన సుంకులమ్మ పూజ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ఓర్వకల్లు టీడీపీ మండల కన్వీనర్ దుగ్గపాటి నాగిరెడ్డి రావడంతో ఉప సర్పంచ్ కుటుంబ సభ్యులు ఆయనకుపూలమాలవేసి ఆహ్వానం పలికారు, మరియు సింగిల్ విండో డైరెక్టర్ రాజశేఖర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారాయణ నాయక్, వెంకటేష్ నాయక్, భీమా నాయక్, హుస్సేన్ బాషా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాల కోసం దేవిని ప్రార్థించారు. టిడిపి మండల కన్వీనర్ నాగిరెడ్డి రావడంతో తాండ గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలిపారు

# నూతన సిరికొండ సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన ఆడే.గజేందర్.

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలందరికీ అందే విధంగా పని చేస్తాను.**

**ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు అందరికీ అందే విధంగా కృషి చేస్తా.**

**యువతరం రాజకీయాల్లోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. ఆడే. గజేందర్.**

**సిరికొండ 14 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సిరికొండ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రామ సర్పంచ్ బొడ్డు. దత్తు ఆదివారం కాంగ్రెస్ పార్టీ బోత్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే. గజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ యువకులు రాజకీయాల్లోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని, ప్రభుత్వంతో సంబంధాలు పెంచుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు కానీ, రేషన్ కార్డు కానీ, ఇతర సంక్షేమ



పథకాలను లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం సిరికొండ నూతన సర్పంచ్ అయినా బొడ్డు దత్తును శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే సిరికొండ మండలం గ్రామ వార్డు సభ్యులందరినీ కూడా ఆయన సన్మానించారు. బొడ్డు దత్తు మాట్లాడుతూ సిరికొండ గ్రామం ఇతర గ్రామాలకు రోల్ మోడల్ గా ఉండే విధంగా అభివృద్ధి చేసుకుందామని, పెద్ద చిన్న తేడా లేకుండా అందరిని సమన్వయం చూసుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, అలాగే ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని సిరికొండ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ సహాయంతో అభివృద్ధి అందరం కలిసి చేసుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్గా గెలిచినా సిరికొండ సర్పంచ్ బొడ్డు.దత్తాత్రి మరియు ఉప సర్పంచ్ తోకల. రాజు.మాజీ జడ్పీటీసీ కుంరం.చంద్ర కళ-రఘురామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్.ఇమామ్, సిరికొండ గ్రామ వార్డు సభ్యులు షేక్.ఇమామ్,కస్బె. రామారావు,బియ్యల. రాజేశ్వర్, గొర్బండ్. సందీప్,షేక్. ఆన్సర్ బీ ముత్రం, మరియు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు నాయకులు మాజీ వార్డు సభ్యులు,మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలిచ్చిన పదవిని బాధ్యతగా భావించండి

**: పట్నం మహేందర్ రెడ్డి**

**పంచాయతీల అభివృద్ధికి సహకరిస్తాం. ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి**

**యాలాల. డిసెంబర్ 14. (రిపబ్లిక్ న్యూస్ )**

సర్పంచులుగా ప్రజలు గెలిపించిన అభ్యర్థులు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. యాలాల మండలం కోకట్ గ్రామ సర్పంచ్ గా గెలిచిన బి. రాజేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఎం .నరేష్ తోపాటు వార్డు సభ్యులు వెంకటయ్య, భీమ్ రెడ్డి, మహమ్మద్ తదితరులు సీనియర్ నాయకులతో కలిసి మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాలవేసి, స్వీట్స్ తినిపించి సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యుల కు ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ పదవి ముళ్ళ కిరీటం లాంటిదని గ్రామంలో ప్రతి సమస్య పై స్పందించాలని ఆయన సూచించారు. కోకట్ గ్రామ



పంచాయతీ అభివృద్ధికి సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావు, మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి తదితరులతో కలిసి అభివృద్ధి కోసం అవసరమైన నిధులు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ ను కలిసిన వారిలో మాజీ ఎంపీటీసీ. ఏ.శంకర్, మాజీ ఎంపీటిసి హనుమప్ప, మాజీ సర్పంచులు శంకర్ రెడ్డి, బాదరప్ప, సీనియర్ నాయకుడు తప్పేటి శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎల్ఐసి వెంకటయ్య, ముస్తఫా, మాల భీమప్ప, మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# పట్టు ఉడుం పట్టు...!!



## ఎల్లమ్మ జాతరలో గుండు ఎత్తు పోటీలు







**తాండూరు డిసెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)**

పట్టరా పట్టు ఉడుం పట్టు అంటూ క్వింటాల్ కు పైగా ఉండే ఒక్కొక్క గుండు రాళ్ళు ను గంజ్ హమాలీ కార్మికులు ఎత్తిపడేశారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోనీ గంజ్ లో వెలసిన శ్రీ రేణుక నాగ ఎల్లమ్మ దేవాలయ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా జాతర సాంప్రదాయ క్రీడలుఆదివారం గంజ్ లో ఉన్న హమాలీ కార్మికులు గుండు రాళ్ళు ఎత్తే పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 10 మంది కార్మికులు పాల్గొన్నారు. ఒక్కొక్క రాయి క్వింటాల్ కి పైగా ఉన్న రాయిని ఒక్కరే ఉడుము పట్టు పట్టినట్లుగా ఎత్తి పడేయాలి. ఈ పోటీలలో ఒంటి చేతతో 74 కిలోల రాయిని మల్లప్ప అనే కార్మికుడు ఎత్తి విజయం సాధించాడు. ఒక క్వింటాల్ గుండు రాయిలను వంశీ, మల్లప్ప ఎత్తి విజయం సాధించారు. దీంతో వారికి దేవాలయ నిర్వాహకులు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ గౌడ్, హరీష్హమాలీ సంఘం అధ్యక్షులు



అంజప్ప, కార్యదర్శి నర్సింలు గుడి అధ్యక్షుడు గట్టు తిమ్మప్ప, గుడి సెక్రటరీ నర్సింలు, మాజీ అధ్యక్షుడు భీమప్ప మాజీ అధ్యక్షుడు శ్రీనివాసు సెక్రటరీ బాలప్ప మాజీ క్యాషియర్ రాజేష్ కురువ మల్లప్ప ,జైన్ సెక్రటరీ గుండప్ప, మాజీ సెక్యూరిటీ కావాలి భద్రప్ప, గౌరవ అధ్యక్షు భద్రప్ప, తదితరులు ఉన్నారు

# ఇటిక్యాల పోలింగ్ బూతును పరిశీలించిన కలెక్టర్ సత్య ప్రసాద్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)**

సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో పోలింగ్ బూత్లను పరిశీలించిన ఓటు హక్కు అనేది స్వచ్ఛత%శీ%గా ఓటింగ్ లో పాల్గొనాలని తెలిపారు కలెక్టర్ వెంబడి రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి ఏఈ ప్రసాద్ అధికారులు పాల్గొనగా దావన్పల్లి గ్రామం లో ఓటు వేసిన మాజీ జడ్పీటీసీ జాదవ్ అశ్విని





# ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం.

**మల్లాపూర్ డిసెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)**

ఇటీవలే మల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సోమ అశ్విన్ కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా శశిధర్ కోశాధికారిగా నూనె పెద్ద శ్రీనివాస్ తోపాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రామ్ కిషన్ లక్ష్మీనారాయణ నూనె ఆంజనేయులు, నరేష్ వెంకటరమణ చంద్రశేఖర్ గాదె మనోహర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చెర్ల కొండాపూర్ గ్రామ సర్పంచ్ గా దేవుని దువాక రవి గెలుపొందారు

**రాయికల్ పట్టణం డిసెంబర్ 14,( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చర్ల కొండాపూర్ గ్రామంలో మొత్తం ఓటర్ సంఖ్య 774 పోలైన ఓట్లు 612 అందులో నుండి 362 దేవుని రవికి 142 ఆకుల రాజేందర్ కు 99 ఆర్ 3 నారాయణ ఆర్మూరు లక్ష్మీనారాయణ వచ్చాయి ఉపసర్పంచ్ ఆర్మూర్ లక్ష్మీనారాయణ ఎన్నుకున్నారు గ్రామంలో సమస్యలతో పోరాడుతున్న గ్రామస్తులకు అన్ని విధాల సహకరిస్తానని చెర్ల కొండాపూర్ అభివృద్ధి దిశలో పయనిస్తానని ఎన్నికలలో నేను గెలిచినందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని దేవుని రవి అన్నారు ఈ రోజే గ్రామంలోని ప్రధానికూడాల్లో వెల్లి ఊరేగింపుగా వెల్లి గ్రామస్తులందరూ కలవడంతో ఆలోచించే వాళ్ళ మధ్య ఊరేగింపు జరిగింది నాకు సహకరించిన మా తండ్రిగారు దేవుని నారాయణ మీసాల సాయి రెడ్డి బదన వేణి రాజిరెడ్డి మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను



# రాయికల్ పట్టణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 23 నుండి 25 వరకు....

**-ఆలయ అర్చకులు తిరునగిరి నర్సయ్య**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణము లో ఉత్తర ద్వారం కలిగిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగును అని ఆలయ అర్చకులు తిరునాగిరి నరసయ్య తెలిపారు మంగళవారంరోజున సాయంత్రం పుణ్యాహవాచనం 24న హోమం మరియు గరుడ కళ్యాణం సంతానార్థులకు సంతానం లేని వారికి గరుడ ప్రసాదం ఇవ్వబడును 25వ తేదీ నాడు గురువారం రోజున స్వామి వారి కళ్యాణం జాతర మరియు అన్నప్రసాదాము కలదు ఈ ఆలయం నిర్మల్ నుండీ 80కిలోమీటర్లు జగిత్యాల నుండీ 25కిలోమీటర్లు కోరుట్ల నుండీ 18కిలోమీటర్లు ఉండును నేషనల్ హైవే 61 జాతీయ రహదారిపై ఆలయము కలదు ధన రూపేనా వస్తురూపేనా భక్తులు ఈ నెంబర్9441632300 పై తిరునాగిరి నర్సయ్య పంపవచ్చు



# రాయికల్ మండల గ్రామ పంచాయతీ సర్పంచ్లుగా ఎన్నికైన అభ్యర్థులు





**రాయికల్ వార్తా లోకం డిసెంబర్ 14**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలము 32గ్రామాల వారీగా సర్పంచ్లు ఎలక్షన్లో విజయం సాధించిన అభ్యర్థులుగుమ్మడి సంతోష్ కుమ్మరి పెల్లి, నల్లల స్వామి ఆలూర్, దేవుని రవి చేర్లకొండ పూర్, రోజా- నవీన్ ఉప్పుమడుగు, బండారి మానస, సాయిరాజ్ ఒడ్డే లింగాపూర్, కోడిపెల్లి రాజవ్వ బోర్నపెల్లి, మీనుగు రాజ్యాగంగు - అంజయ్య కొత్తపేట, వాకిటి గంగారెడ్డి ధర్మాజీపేట, తాళ్లపల్లి రాధిక- శ్రీరామ్ శ్రీరాంనగర్, బోదాసు చంద్రశేఖర్ వడ్డెర కాలనీ, పడాల పూర్ణిమ-తిరుపతి కట్కాపూర్, గుర్రం భావన- మహేందర్ భూపతిపూర్, సిరిపురం నవీన్ అయోధ్య, సుధాకర్ కైరగూడెం, పరిష శంకర్ జగన్నాథ్ పూర్, అంజన్న కిష్టంపేట, తలారి నాగమణి- రాజేష్ మైతపూర్ సంగం కీర్తన రమేష్ మూటపెల్లి, ఇటిక్యాల్ నీరేటి శ్రీనివాస్,మంకీ నాయక్ తండ మాలోతు తిరుపతి, తట్ల వాయి ఆకుల మల్లేష్, చింతలూర్ బాలోతు వనిత రమేష్,మాలోతు ప్రసాద్ దావన్ పెల్లి ఎన్నికయ్యారు













## ఓర్వకల్లు మండలం లోని నన్నూర్ లో అమీలియో హాస్పిటల్స్ వారి ఉచిత వైద్య శిబిరం

### పాణ్యం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)**

ఆదివారం,ఓర్వకల్లు మండలం లోని నన్నూరు గ్రామం లో అమీలియో హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం గౌరు చరిత రెడ్డి అద్వర్యం లో ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్న గ్రామ పెద్దలుమాట్లాడుతూ డాక్టర్లు దైవంతో సమానమని ప్రజలు ఎక్కడ ఇబ్బందులలో ఉన్న అక్కడికేవెల్లి పట్టణ,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యం అందిస్తారనీ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోని ఆరోగ్యాలను కాపాడుకోవాలని ప్రస్తుత పరిస్థితుల్లో అది అందరి బాధ్యతని అన్నారు.కర్నూలు నగరానికి చెందిన అమీలియో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్యులు %ణతీ%.శైలజ (అసిస్టెంట్ గైనిక్), %ణతీ%. రమా దేవి(అసిస్టెంట్ జనరల్ మెడిసిన్), ఆప్తోల్మాలజీ టెక్నిషియన్స్ %ఎప్థుఅఁతీుష్థుం , 2ణ వఏష్ట్రశీ% టెక్నీషియన్ కళ్యాణి మరియు అమీలియో స్టాఫ్ పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు కంటిచూపు, షుగర్, బీపీ, ఈసీజీ, 2%ణ జుజనూ%తదితర పరీక్షలు చేసి అవసరం మేరకు ఉచితంగా మందులు, కరోనా నేపథ్యంలో ఉచిత మాస్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలదగ్గరకు వచ్చి ఉచితంగా వైద్య సేవలను అందజేయడం అభినందనీయమని ఇలాంటి సేవలను అందిస్తున్న వైద్యులు లక్ష్మీ ప్రసాద్ చాపె ప్రశంసనీయులని వారి సేవలు ఇలాగే కొనసాగాలని అదేవిధంగా పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.అమీలియో వరప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలకోసం జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామల పెద్దలు తమను సంప్రదించవచ్చునని ఆ గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. సెల్ 9182179345ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,అమీలియో ఈసిబ్బంది పాల్గొన్నారు

# పల్లెల్లో జోరుగా కర్ణాటక మద్యం

**నిబంధనలకు విరుద్ధంగా కర్ణాటక మద్యం విక్రయాలు**

**పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు**

**మంత్రాలయం, డిసెంబర్, 14,(రిపబ్లిక్ న్యూస్):** మండలంలోని కర్ణాటక మద్యం జోరుగా సాగుతుందని పల్లెల్లో మారుమూల వగరుర్, బుదురు, మాలపల్లి గ్రామాలు మత్తులో ఊలుతున్నాయని జోరుగా అమ్ముతున్నట్లు ప్రజలు నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కర్ణాటక మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారు అనేకమంది కర్ణాటక మద్యం కొనుగోలు చేసి జేబులు గుళ్ళ చేసుకుంటున్నారు అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధిపాలవుతున్నాయి మండలంలోని గ్రామాల్లో బహిరంగంగానే కర్ణాటక మద్యం అమ్ముతున్నారు. వైపు నాటు సార మానేసిన వారికి ప్రభుత్వం సహాయ ఉపాధి మార్గాలతో జీవనాపాలు కల్పిస్తుంటే మరోవైపు ఈ కర్ణాటక మద్యం ప్రజలను మత్తులో ముంచేస్తున్నాయి కానీ అధికార యంత్రాంగం చర్యలు తీసుకుపోవడంలో విఫలమవుతుంది. కర్ణాటక మద్యం ఎమ్మార్పీ ధరలకంటే 10 నుంచి 50 రూపాయలు వరకు అధికంగా విక్రయిస్తున్నారు ముఖ్య గ్రామాల్లో మాత్రమే మద్యం కర్ణాటక ఏర్పాటు చేసి ఎంత జరుగుతున్న సంబంధం అధికారులు పట్టించుకోకపోవడం బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి



### పచ్చని సంసారాల్లో చిచ్చు

మద్యం పచ్చని సంవత్సరాల్లో చిచ్చు పెడుతుంది కర్ణాటక మద్యం తో పొద్దంతా పనిచేసే సంపాదించిన సొమ్మును మద్యానికి విచ్చేస్తూ కుటుంబాలు వీధిని పడేస్తున్నారు గ్రామాల్లో ఈ కర్ణాటక మద్యం యువత ఎడా పడ లేకుండా మామూలు మత్తులో జోగుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు.

### పేరుకే కిరాణం అమ్మేది కర్ణాటక మద్యం

మండలంలోని కొన్ని దుకాణాలలో పేరుకే ప్రధాన మంగిడి అమ్మేది మాత్రం కర్ణాటక మద్యం వ్యాపారంగా చేస్తున్నారు సొంత ఇళ్లలో ప్రజలు పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారు మద్యం మత్తులో ఇల్లు మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నాన్న రభస చేస్తున్నారు గ్రామస్తులు ఆరోపిస్తున్న ప్రతిజ్ఞ గ్రామాల్లో కర్ణాటక మద్యం ఏరులై పారుతుంది అధికారులు కన్న సన్నుల్లోనే అమ్మకాలు జరుగుతున్నట్లు విక్రయించిన సంబంధిత అధికారులు తీసుకురాకపోవడం ఎక్కువ ధరలు కమ్ముతున్నట్లు తెలుస్తోంది

### పనికి వెళ్లకుండా పట్టపగలే తాగుతున్నారు

గ్రామాల్లో పనికి వెళ్లకుండా పట్టపగలే కర్ణాటక మద్యం సేవిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు దీంతో ఎన్నో కుటుంబాలు గొడవలు జరుగుతూ ఉన్నాయి పట్టించుకోవాల్సిన అధికారులు పట్టించుకోలేకున్నట్లు పోతుంది దీని పరిస్థితి చాలా దారుణంగా మారిందన్నారు.

# ‘స్వచ్ఛ నగర’ దిశగా కర్నూలులో భారీ అడుగులు

**ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు 27 జెసిబిలతో స్పెషల్ డ్రైవ్**

**ప్రజల భాగస్వామ్యమే శుభ్రతకు మూలం**

**కమిషనర్ పి.విశ్వనాథ్**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 14)**

కర్నూలును స్వచ్ఛ నగరంగా సాకారం చేయాలనే లక్ష్యంతో నగరపాలక సంస్థ విస్తృత చర్యలు చేపట్టిందని మున్సిపల్ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ సిటీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఖాళీ స్థలాల్లో విస్తరించిన పిచ్చి మొక్కల తొలగింపునకు ఆదివారం 27 జెసిబిలతో ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు.నగరంలోని ఐదు రహదారుల కూడలి సమీపంలోని పాత ఎస్పీ బంగ్లా వద్ద జెండా ఊపి ఈ కార్యక్రమానికి కమిషనర్ శ్రీకారం చుట్టారు. అనంతరం బుధవారపేట స్మశాన వాటిక పక్కన, కొత్తపేట ప్రాంతాల్లో చేపట్టిన శుభ్రత పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల వల్ల పాములు, తేళ్లు, దోమలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని, పందులు ఆవాసంగా మార్చుకుని పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయని తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలోనే ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు వెల్లడించారు.మంత్రి టీ.జీ.భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరిల చొరవతో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి 27 జెసిబిలను అందించడం అభినందనీయమని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ నగర లక్ష్యం సాధ్యమవుతుందని, శుభ్రతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.ఖాళీ స్థలాల యజమానులు శుభ్రత పాటించని పక్షంలో నగరపాలక సంస్థ చర్యలు తీసుకుని జరిమానాలు విధిస్తుందని, జరిమానా చెల్లించిన తరువాతనే సంబంధిత అనుమతులు, పన్ను ప్రక్రియలు చేపడతామని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డా. నాగశివ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతలే లక్ష్యంగా కర్నూలు జిల్లాలో ‘పల్లె నిద్ర’ కార్యక్రమాలు

**ప్రతి రోజు ఆరు గ్రామాల్లో రాత్రి బస చేస్తూ ప్రజల్లో భద్రతపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 14)**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా వ్యాప్తంగా పోలీసులు రాత్రి బస (పల్లె నిద్ర) కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ప్రతిరోజూ ఆరు గ్రామాల్లో పోలీసు అధికారులు రాత్రి బస చేస్తూ గ్రామస్తులతో నేరుగా మమేకమవుతున్నారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొన్నా చట్టపరమైన చర్యలు




తీసుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే దళారుల మాటలు నమ్మవద్దని, మహిళలు, బాలబాలికలపై జరిగే నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అలాగే సైబర్ మోసాల బారిన పడకుండా అపరిచిత కాల్స్, లింకులను క్లిక్ చేయకూడదని, బ్యాంకు ఖాతాల వివరాలు ఎవరికీ తెలియజేయరాదని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సైబర్ నేరాల బారిన పడిన వారు వెంటనే 1930కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు సూచించారు.గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా యువత, ప్రజలు తమ వంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ పల్లె నిద్ర కార్యక్రమాల్లో పోలీసు అధికారులు, గ్రామ పెద్దలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఈత క్రీడాకారులను అభినందించిన కర్నూల్ ఎంపీ బస్తిపాడు నాగరాజు





**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం రోజు,న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ లో పాల్గొంటున్న కర్నూలు ఈత క్రీడాకారులను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అభినందించారు. అండర్ 19 విభాగంలో పాల్గొంటున్న పి. హేమలత అండర్ 17 విభాగంలో పాల్గొంటున్న కె. శృతి, సిరి చేతన రాజ్, పి. లహరి లను డిల్లీలో ఎంపీ అభినందించారు. వారు పాల్గొంటున్న ఈవెంట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## ఈ నెల 15న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీలు “meekosam.ap.gov.in” లో నమోదు చేసుకోవచ్చు**

**సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):**ఈ నెల 15న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో **meekosam.ap.gov.in** ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు.అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## గుమితంతాండలో సుంకులమ్మ, మారెమ్మ, శవల్ బాయ, పెద్దమ్మకు పూజలు

**గ్రామ పెద్దల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే**





**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)**ఓర్వకల్లు మండలం గుమితంతాండ గ్రామంలో ఆదివారం రోజు వైఎస్ఆర్సీపీ నాయకులు భీమ నాయక్ సుంకులమ్మ, మారెమ్మ, శవల్ బాయ మరియు పెద్దమ్మ దేవతలకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com